క్లుప్తంగా

దరఖాస్తు గడువు పొడిగింపు

బాన్సువాడ రూరల్: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు గడువును 16వ తేదీ వరకు పొడిగించినట్లు బోర్లం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ పద్మకుమారి తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2023–24లో 5వ తరగతిలో ప్రవేశం కోసం ప్రవేశ పరీక్ష ద్వారా సీట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



నాగిరెడ్డిపేట: సైబర్ నేరాల నియంత్రణ కోసం అప్రమత్తంగా ఉండాలని గోపాల్‌పేటలో మంగళవారం పోలీసులు అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైతే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. అదేవిధంగా షీ టీం గురించి వివరించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు గంగారాం, దక్షిణామూర్తి, శ్రీనివాస్, మహేష్, సాయిలు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనుమానితులుంటే సమాచారం ఇవ్వండి



లింగంపేట: అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల గురించి సమాచారం ఇవ్వాలని ఎస్సై శంకర్ కోరారు. ఈ మేరకు మంగళవారం పలు గ్రామాల్లో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్లను అపహరిస్తూ అందులోని కాపర్ వైరు, ఆయిల్‌ను ఎత్తుకెళ్తున్నారని గుర్తు చేశారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



పిట్లం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు శప్తంరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు విజయ్, వాసరి రమేష్, జొన్న శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, అకుల లక్ష్మన్, షఫీ పాల్గొన్నారు.

ఉద్యమానికి మద్దతు ఇవ్వండి



కామారెడ్డి టౌన్: జిల్లా ఆస్పత్రిని మరో ప్రాంతానికి తరలించాల్సి వస్తే దోమకొండలో ఏర్పాటు చేయాలని చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలపాలని కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి షబ్బీర్ అలీకి విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, టీఎన్ఎస్ఎఫ్, టీజేఎస్ విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని షబ్బీర్ అలీ నివాసంలో కలిసారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఐరెని సందీప్, బాలు, సతీష్, లక్ష్మన్ యాదవ్, సురేష్ తదితరులున్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



మాచారెడ్డి/బాన్సువాడ రూరల్: సిమెంట్ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని మాచారెడ్డి ఎంపీపీ నర్సింగరావ్ సూచించారు. గజ్యానాయక్ తండాలో నిర్మిస్తున్న పనులను ఆయన పరిశీలించారు. సోమారంపేట పంచాయతీ పరిధిలోని బండతండాలో సర్పంచ్ నీల సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించారు. బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట గ్రామంలో చేపడుతున్న స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణ పనులను సర్పంచ్ మాలెపు నారాయణరెడ్డి పరిశీలించారు.

హోలీ.. రంగుల కేళి



నిజాంసాగర్‌లో..



తున్కిపల్లి తండాలో సందడి



పిట్లంలో ఎంపీపీ కవిత..



ఎల్లారెడ్డిలో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు



సదాశివనగర్‌లో ప్రజాప్రతినిధులు..



కలెక్టరేట్ ప్రకృతి వనంలో హోలీ వేడుకల్లో కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్లు, అధికారులు



నర్వలో విద్యార్థుల సందడి..

- వాడవాడలా సంబరాలు
- పలుచోట్ల కామదహనం

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా మహిళలు, పురుషులు ఒకరినొకరు రంగులు చల్లుకొని సంబరాలు చేసుకున్నారు. సోమవారం రాత్రి కాముని దహనం కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ పాల్గొని హోలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. భిక్కనూరులోని తెలంగాణ యునివర్శిటీ సౌత్ క్యాంపస్‌లో నిర్వహించిన కామదహన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత తురాన్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు సంబరాల్లో పాల్గొన్నారు.



కామారెడ్డిలోని అశోక్‌నగర్ కాలనీలో..



కామారెడ్డిలోని ఐదుగుడుల ప్రాంతంలో..



కామారెడ్డిలోని లింగాపూర్ స్వప్నలోక్ కాలనీలో..



రాజంపేటలో హోలీ సంబరాలు..



తాడ్వాయిలో..



టేక్రియాల్‌లో చిన్నారుల సందడి..



కామారెడ్డి వేణుగోపాలస్వామి ఆలయం వద్ద..



కామారెడ్డిలోని విద్యానగర్‌లో..



బాన్సువాడ పట్టణంలో..



బాన్సువాడ మండలం రాంపూర్ తండాలో..



కామారెడ్డిలో..



కామారెడ్డిలో న్యాయవాదులు..



బీర్కూర్‌లో..



భిక్కనూరు పోలీస్ స్టేషన్‌లో..



పిట్లం మండలం చిన్నకొడపగల్‌లో..



మద్నూర్‌లో సర్పంచ్, పోలీసులు



కామారెడ్డిలోని కాకతీయ నగర్‌లో..



నాగిరెడ్డిపేటలో కామదహనం..



దేవునిపల్లిలో హోలీ సంబరాలు..



శ్రీ సిద్ధరామేశ్వరనగర్‌లో..



లింగంపేటలో..

పాలకవర్గంలో అందరూ మహిళలే

- ఆదర్శం గిర్నితండా పంచాయతీ



గ్రామ పంచాయతీలో సమావేశమైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

మహిళా దినోత్సవం

నిజాంసాగర్: మండలంలోని గిర్నితండా పాలకవర్గంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా మహిళలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొదటి పాలకవర్గంలోని సభ్యులందరినీ మహిళలను ఎన్నుకోవడం విశేషం. కొన, నడిమి, గిర్ని తండాలను కలిపి గిర్ని తండాను ప్రభుత్వం పంచాయతీగా ఏర్పాటు చేసింది. సర్పంచ్ స్థానం ఎస్టీకి రిజర్వ్ అయింది. సర్పంచ్‌గా కడావత్ అనిత, ఉప సర్పంచ్‌గా కడావత్ సుశీల ఉన్నారు. గిర్నితండాలోని వార్డు సభ్యులుగా మహిళలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పంచాయతీ పరిధిలో 800 మంది వరకు జనాభా ఉన్నారు. పంచాయతీ అభివృద్ధికి నిధుల కేటాయింపులో ఎమ్మెల్యే అధిక ప్రాధాన్యత ఇచ్చారు.

పంచాయతీ అభివృద్ధికి కృషి



పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నాం. తండాల్లో మురికి కాలువలు, రోడ్లు వేయించేలా చర్యలు. ప్రధాన సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నా. వార్డు సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శి మహిళ కావడం ఆనందాన్నిస్తోంది.

– అనిత, సర్పంచ్, గిర్నితండా

ట్రాఫిక్‌తో నిత్యం కుస్తీ



మద్నూర్‌లో అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్

మద్నూర్: మండల కేంద్రమైన మద్నూర్ పాత బస్టాండ్ కూడలి వద్ద ప్రధాన రహదారిపై వాహనాలు ఇష్టం వచ్చినట్లు నిలిపివేస్తున్నారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఆటోలు, బైక్‌లు రోడ్డుపై నిలిపివేస్తుండటంతో పాదచారులు, ఇతర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రి, వసతి గృహాలు ఉండడంతో నిత్యం విద్యార్థులు, ప్రజలతో సందడిగా ఉంటుంది. తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్



కామారెడ్డిలోని సరంపల్లిలో..

నాగిరెడ్డిపేట: మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వాటి గురించి అవగాహన ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఈశ్వరీబాయి సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాల్తుమ్మెద, చీనూర్ గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం మహిళా సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహహింస, ఆస్తిహక్కు, శారీరక, మానసిక వేధింపులు తదితర వాటి నుండి రక్షణ పొందేందుకు మహిళలకు ప్రత్యేక చట్టాలు న్నాయన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రతిభ, సౌందర్య, అంగన్‌వాడి టీచర్లు సుగంధ, భాగ్యమ్మ, శ్యామల, ఇందిర, వార్డు స భ్యులు స్వరూప, సత్యవ్వ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని సరంపల్లిలో కౌన్సిలర్ ఆకుల రూప అధ్యక్షతన మంగళవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. న్యాయవాది షాబానాబేగం మహిళల హక్కులు, బాధ్యతల గురించి తెలియజేశారు. అదేవిధంగా ఆరోగ్య సమస్యలపై డాక్టర్ ప్రియాంక అవగాహన కల్పించారు. సమావేశంలో సరంపల్లి మహిళా సంఘాల అధ్యక్షురాలు ఎస్.రవళి, రిసోర్స్‌పర్సన్లు లావణ్య, మంజుల, మమత, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ఆందోళన

గాంధారి: మండల పరిధిలోని నేరల్‌లో ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు బైటాయించి న్యాయం చేయాలని రెండు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నేరల్ గ్రామానికి చెందిన వారిద్దరూ ప్రేమించుకున్నారు. విషయం యువతి తల్లిదండ్రులకు తెలియక ఆమెకు వేరే గ్రామానికి చెందిన యువకుడికి ఇచ్చి వివాహం చేశారు. అయితే ప్రేమికుడు ఆమెకు ఫోన్ చేసి భర్తను వదిలేసి వస్తే పెళ్లి చేసుకుందామని లేకపోతే ఇద్దరం కలిసి చనిపోదామని ఆమె అత్తారింటికి వెళ్లిన యువకుడు పురుగుల మందును బలవంతంగా తాగించి వచ్చాడు. ప్రేమ వ్యవహారం యువతి అత్తారింట్లో తెలిసి ఆమెను తల్లితండ్రులకు అప్పగించారు. అప్పటి నుంచి ప్రియుడు కన్పించకుండా పోయాడు. దీంతో న్యాయం కోసం ఆమె ప్రియుడి ఇంటి ఆందోళన కొనసాగిస్తున్నారు.

■ పెద్దమ్మ పండుగకు రావాలని 'విప్'నకు ఆహ్వానం

కామారెడ్డి రూరల్: మండలంలోని రాఘవపూర్ గ్రామంలో శుక్రవారం నుంచి నిర్వహించనున్న పెద్దమ్మ పండగకు తప్పకుండా హాజరు కావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు గ్రామస్తులు మంగళవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కదిరే సాగర్ గౌడ్, ముదిరాజ్ సంఘం సభ్యులు దేవదాసు, సిద్దయ్య, స్వామి, నరేష్, నారాయణ, శ్రీనివాస్, దత్తయ్య, దేవరాజు, నరేష్, బాలరాజు, రాజేందర్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిద్ధరామేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు..

భిక్కనూరు: దక్షిణకాశీగా పేరొందిన భిక్కనూరు శ్రీ సిద్ధరామేశ్వరాలయం బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌ను మంగళవారం ఆలయ కమిటీ తరపున ఆహ్వానించారు. ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. 13న నిర్వహించనున్న కల్యాణోత్సవానికి హాజరు కావాలని ఆయన్ను కోరారు. ప్రభుత్వ విప్‌ను కలిసిన వారిలో ఆలయ పునర్ నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి, సర్పంచ్ తున్కి వేణు, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ బోడ నరేషు, బీఆర్ఎస్ నేతలు సరస్వతి ప్రభాకర్, బోండ్ల శేఖర్ ఉన్నారు.



ఆధ్యాత్మికం

■ **నేటి నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవాలు**

బాన్సువాడ రూరల్: పట్టణంలోని కోటగల్లిగుట్టపై కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు బుధవారం నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అల్లి క్రిష్ణ తెలిపారు. 10న తీర్థగోష్టి , కల్యాణ మహోత్సవం ఉంటుందని ఆయన వెల్లడించారు.

■ **త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేయండి**



నాగిరెడ్డిపేట: మండలంలోని తాండూర్‌లో ఉన్న త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి ఎమ్మెల్సీ కవితను కోరారు. హైదరాబాద్‌లోని కవిత నివాసంలో మంగళవారం మనోహర్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు.

■ **సామూహిక నవదుర్గ వ్రతం**

నవదుర్గ వ్రతంలో పాల్గొన్న భక్తులు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి తూర్పు హౌసింగ్ బోర్డుకాలనీలోని శ్రీశారదామాత ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా సామూహిక నవదుర్గ వ్రతం నిర్వహించారు. వేదపండితుడు జి.అంజనేయశర్మ మాట్లాడుతూ వివాహ, సంతాన, ఉద్యోగ సర్వప్రయత్నాల సాఫల్యత కోసం పౌర్ణమి రోజు నిర్వహించే నవదుర్గ వ్రతంలో పాల్గొనాలని సూచించారు. అనంతరం పెద్దింటి సత్యనారాయణ, సావిత్రి దంపతులు అన్నదానం నిర్వహించారు.

■ **హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు**

బస్వాపూర్‌లో హనుమాన్ స్వాములకు అన్నదానం

భిక్కనూరు: మండలంలోని బస్వాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.